మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం



7

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 349 బుధవారం 07 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

రాజస్థాన్ భూభాగంలో భారీస్థాయి

## యుద్ధ విన్యాసాలకు సర్వం సిద్ధం

**దేశవ్యాప్తంగా విన్యాసాల వేళ సరిహద్దు విమానాశ్రయాల నుంచి రాకపోకలు బంద్**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత వాయుసేన వార్ గేమ్స్ చేపడుతోంది. పాకిస్థాన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్ భూభాగంలో భారీస్థాయి యుద్ధ విన్యాసాలు నిర్వహించడానికి సిద్ధమైంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా పౌరుల భద్రత, సంక్షోభ సమయాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ కూడా జరుగుతున్నాయి. వాయుసేన వర్గాల సమాచారం ప్రకారం ఈ విన్యాసాలు

2



శాంతి లేదా విధ్వంసం,

## భారత్ నిర్ణయించుకోవాలి

**భారత్‌తో శాంతి చర్చలకు పాకిస్థాన్ సుముఖంగా ఉందన్న బిలావల్ భుట్టో**

మన గళం, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం సింధూ జలాల ఒప్పందంపై భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాల నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో శాంతి చర్చలకు తమ దేశం సిద్ధంగా ఉందని ప్రకటిస్తూనే, విధ్వంసం లేదా శాంతిలో ఏదో ఒకటి తేల్చుకోవాల్సిందిగా భారత్‌కు అల్టిమేటం జారీ చేశారు. పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీలో

2





ఇకపై భారతీయులకే

## దక్కుతాయి

మన గళం, న్యూఢిల్లీ :పాకిస్తాన్‌తో దశాబ్దాల నాటి సింధు జల ఒప్పందాన్ని రద్దు చేయాలని భారతదేశం తీసుకున్న నిర్ణయం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం(మే 06) తన తొలి బహిరంగ వ్యాఖ్యలు చేశారు. భారతదేశానికి

2

## రేషన్ కార్డు లేని వారికి చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్..

# దరఖాస్తుల స్వీకరణ

- కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకోవడంతో పాటు కార్డుల్లో మార్పులు చేర్పులు..
- రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు
- కోడ్ సెక్యూరిటీ ఫీచర్లతో స్మార్ట్ కార్డులు జారీ చేస్తాం
- నెలరోజులపాటు దరఖాస్తుల స్వీకరణ

మన గళం, అమరావతి : కొత్త రేషన్ కార్డుల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వారికి ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది.. రేపటి నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకోవడంతో పాటు కార్డుల్లో మార్పులు చేర్పులు.. అంటే.. రేషన్‌కార్డు స్ప్లిట్, కార్డుల్లో కొత్త సభ్యుల చేరిక, చిరునామాలో మార్పులు చేసేందుకు కూడా అవకాశం కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటన్నింటిని పరిశీలించి మార్పులు చేస్తామని.. నాదేండ్ల మనోహర్ వెల్లడించారు. అయితే.. రేషన్ కార్డులలో మార్పులు చేయనున్నట్లు మంత్రి నాదేండ్ల మనోహర్ వివరించారు. కోడ్ సెక్యూరిటీ ఫీచర్లతో స్మార్ట్ కార్డులు జారీ చేస్తామని.. రేషన్ కార్డులపై ప్రభుత్వాధినేతల ఫోటోలు లేకుండా కేవలం ప్రభుత్వ చిహ్నాలతోనే స్మార్ట్ కార్డులు జారీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ కార్డుల్లో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందదన్నారు. అంతేకాకుండా.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయంటూ వెల్లడించారు. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని.. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి తమ వివరాలు తెలుసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జూన్ నుంచి స్మార్ట్ కార్డులు జారీ అవుతాయని.. ప్రస్తుతం ఏపీలో 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయిందన్నారు. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా





దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని.. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి వెల్లడించారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా వెసులుబాటు ఉందని మంత్రి నాదేండ్ల మనోహర్ తెలిపారు.




జర్మనీలో కదం

## తొక్కిన భారతీయులు




**- జర్మనీలోని 700 మంది భారతీయులు శాంతియుత నిరసన**

మన గళం డెస్క్ : ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయినందుకు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జర్మనీలోని సెంట్రల్ మ్యూనిచ్‌లో దాదాపు 700 మంది భారతీయ సమాజం సభ్యులు శాంతియుతంగా నిరసన తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగిన

2



సైరన్ మోగుతుంది..

## బీ అలర్ట్..

మన గళం, న్యూఢిల్లీ : భారత్-పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ భారత్ చేపడుతున్న చర్యలతో పాక్ వణికిపోతోంది. ఏ క్షణమైన తమపైన భారత్ దాడి చేస్తుందని తీవ్రంగా భయపడుతోంది. అంతర్జాతీయంగా ఏకాకిగా

2



ఏపీ నూతన ఎలక్ట్రానిక్

## పాలసీ విడుదల

**ఎలక్ట్రానిక్స్ తయారీకి ఏపీ భారీ ప్రోత్సాహం**

మన గళం, అమరావతి : రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ రంగం అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నూతన ఎలక్ట్రానిక్ ఉత్పత్తి విధానానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ పాలసీ ద్వారా రూ.4.2 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను రాష్ట్రంలో తయారు చేయాలని, అలాగే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ప్రభుత్వం

2

నంద్యాల జిల్లలో

## పెద్దపులి కలకలం



**ఆవులపై వరస దాడులు.. కన్నీరు పెడుతున్న రైతన్నలు**

2

మన గళం, నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణ శివారులో వాట్సాప్ పెద్దపులి దాడులతో ఆవుల రైతులు బెంబేలెత్తుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున మద్రాస్ కాల్వ సమీపంలో ఆవుల మందపై పెద్ద పులి వరుస దాడులు చేసింది సోమవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసి ఐదు సంవత్సరాల ఆవును చంపగా




ప్రకాశం జిల్లాలో

## భూకంపం

మన గళం, ప్రకాశం: ప్రకాశం జిల్లా పొదిలిలో స్వల్ప భూకంపం వచ్చింది. మంగళవారం ఉదయం 9.54 గంటలకు భూమి కంపించింది. సుమారు 5 సెకన్లపాటు భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. కొత్తూరులోని రాజు దవాఖాన వీధి, బ్యాంకు కాలనీ, ఇస్లాంపేటలో ప్రకంపణలు వచ్చాయి. దీంతోన మహిళలు ఇండ్లలోనుంచి పరుగులు తీశారు. కాగా, సోమవారా సాయంత్రం తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించిన విషయం

2

## రాజస్థాన్ భూభాగంలో భారీస్థాయి
# యుద్ధ విన్యాసాలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సుమారు ఐదున్నర గంటల పాటు నిర్విరామంగా సాగే ఈ కసరత్తులో రఫేల్, సుఖోయ్-30, మిరాజ్ 2000 వంటి అత్యాధునిక, శక్తివంతమైన యుద్ధ విమానాలు పాల్గొననున్నాయి. ఈ విన్యాసాలకు సంబంధించి పైలట్లకు ముందస్తు సమాచారాన్ని (నోటీస్ టు ఎయిర్‌మెన్ - వాయుసేన ఇప్పటికే జారీ చేసింది. ఈ విన్యాసాల కారణంగా సరిహద్దు ప్రాంతాల్లోని విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న ప్రస్తుత తరుణంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పౌర రక్షణ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. వైమానిక దాడులు, బాంబు దాడులు వంటి అత్యవసర, సంక్షోభ పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఎలా స్పందించాలి, తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే దానిపై అవగాహన కల్పించడమే ఈ డ్రిల్స్ ప్రధాన లక్ష్యం. ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 300 ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ మాక్ డ్రిల్స్‌ను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారు.

# శాంతి లేదా విధ్వంసం, భారత్ నిర్ణయించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ, బిలావల్ భుట్టో భారత్‌తో చర్చల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్ శాంతి మార్గాన్ని కోరుకుంటే, బిగించిన పిడికిలితో కాకుండా స్నేహ హస్తంతో ముందుకు రావాలి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో చర్చలకు రావాలి. పొరుగు దేశంగా వారితో కూర్చుని వాస్తవాలు మాట్లాడుకుందాం" అని ఆయన అన్నారు. అయితే, ఇదే సమయంలో, "ఒకవేళ అలా కాదనుకుంటే, పాకిస్థాన్ ప్రజలను ఎవరూ మోకరిల్లేలా చేయలేరని గుర్తుంచుకోవాలి. పాక్ ప్రజలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారు. ఇది యుద్ధంపై మక్కువతో కాదు. స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమే" అంటూ హెచ్చరిక ధోరణిలో వ్యాఖ్యానించారు. ఇటీవల సింధూ నదీ జలాల విషయంలో "నీరు పారకపోతే రక్తం పారుతుంది" అంటూ బిలావల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

– ఉగ్రవాదంపై అంగీకారం, గత చరిత్రగా అభివర్ణన

ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్, ఉగ్రవాద సంస్థలకు పాక్ మద్దతు ఇచ్చిందని, ఆర్థిక సాయం అందించిందని చేసిన వ్యాఖ్యలతో బిలావల్ భుట్టో ఏకీభవించారు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు గతంలో సంబంధాలున్నది నిజమేనని ఆయన అంగీకరించారు. అయితే, అది ఒక 'ముగిసిన అధ్యాయం' అని, తమ చరిత్రలో అదొక 'దురదృష్టకరమైన భాగం' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ బాధితురాలిగా మారిందని, తాము ఉగ్రవాదాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదని ఆయన తెలిపారు.

# ఇకపై భారతీయులకే దక్కుతాయి



కేటాయించిన నీరు ఇప్పుడు దేశంలోనే ఉంటుందని, దానిని ఉపయోగిస్తామని ఆయన అన్నారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఇంతకుముందు భారతదేశానికి చెందిన నీరు బయటకు పోయేది. ఇప్పుడు భారతదేశ నీరు భారతదేశానికి అనుకూలంగా ప్రవహిస్తుంది, భారతదేశానికి అనుకూలంగా ఉంటుంది. భారతదేశానికి మాత్రమే ఉపయోగపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వం సింధు జల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. ఇది ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో 1960లో పాకిస్తాన్‌తో సంతకం చేసిన చారిత్రాత్మక జల భాగస్వామ్య ఒప్పందం. పహల్గామ్‌లో 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత సింధు నదీ జలాల ఒప్పందాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రద్దు చేశారు.

జాతీయ భద్రతపై ప్రభుత్వ అత్యున్నత నిర్ణయం తీసుకునే సంస్థ అయిన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ ఈ ఒప్పందాన్ని నిలిపివేయాలనే నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ సస్పెన్షన్ అమలులో ఉంటుందని భారతీయ అధికారులు స్పష్టం చేశారు. ఈ ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత భారతదేశం అధికారికంగా దాని అమలును అడ్డుకోవడం ఇదే మొదటిసారి. ఇది దాని దౌత్య వైఖరిలో గణనీయమైన మార్పు. నిరంతర ఉద్రిక్తతల కారణంగా సంవత్సరాలుగా సమీక్ష కోసం అప్పుడప్పుడు పిలుపులు వచ్చినప్పటికీ, ఈ ఒప్పందం ఇప్పటివరకు తాకలేదు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో గత ప్రభుత్వాలు విముఖత చూపడాన్ని విమర్శిస్తూ, ప్రధానమంత్రి మోదీ మంగళవారం మాట్లాడుతూ, "ఒకప్పుడు ప్రజలు అవసరమైన చర్యలు తీసుకునే ముందు ప్రపంచం ఏమనుకుంటుందో ఆలోచించేవారు. తమకు ఓట్లు వస్తాయో లేదో, తమ సీటు సురక్షితంగా ఉంటుందో లేదో ఆలోచించేవారు. ఈ కారణాల వల్లే ప్రధాన సంస్కరణలు ఆలస్యం అయ్యాయి. ఏ దేశం కూడా ఇలా పురోగమించలేదు. మనం దేశాన్ని ముందు ఉంచినప్పుడే దేశం పురోగమిస్తుంది" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# జర్మనీలో కదం తొక్కిన భారతీయులు

మొదటిపేజీ తరువాయి

ఈ నిరసన సమీపంలోని చారిత్రాత్మక గెష్విస్టర్-స్కోల్-ప్లాట్జ్ వద్ద ప్రారంభమై ముంచ్నర్ ఫ్రీహీట్ వద్ద ముగిసింది, పహల్గామ్ బాధితులకు సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తూ బలమైన సందేశాన్ని పంపింది. ఈ నిరసనకు పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్, ప్రముఖ జర్మన్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హాన్స్ థీస్, మ్యూనిచ్ నగర కౌన్సిలర్ డెలిజా బలిడెమాజ్ వంటి ప్రముఖ జర్మన్ రాజకీయ ప్రముఖుల మద్దతు పలికారు. ఉగ్రవాదాన్ని ఖండించడానికి, అంతర్జాతీయ శాంతి ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి ప్రదర్శనకారులతో పాటు నిలిచారు. డాక్టర్ థీస్ బాధితుల కోసం ప్రార్థనలు చేస్తూ, ఉగ్రవాదం, మతపరమైన తీవ్రవాదాన్ని అన్ని రూపాల్లో ఖండిస్తూ తీవ్ర భావోద్వేగ సందేశాన్ని ఇచ్చారు. భారతీయ డయాస్పోరా చొరవను ఆయన ప్రశంసించారు. నేరస్థులను న్యాయం ముందు నిలబెట్టాలి. అదే సమయంలో, రెండు అణ్వాయుధ దేశాలు భారత్-పాకిస్తాన్ మధ్య మరింత ఉద్రిక్తతను నివారించడానికి మనం చేయగలిగినదంతా చేయాలి. బాధితులతో అండగా నిలబడతామని అన్నారు. పహల్గామ్ దాడిపై ఆగ్రహించిన భారతీయ సమాజాల ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మ్యూనిచ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల యూరప్ అంతటా భారతీయ సమాజ సమూహాలు ఇలాంటి ప్రదర్శనలను నిర్వహించాయి. హింసాకాండలో ప్రభావితమైన వారితో తమ ఆందోళనలను వ్యక్తం చేస్తూ, ఐక్యతను వ్యక్తం చేస్తున్నాయి.

# సైరన్ మోగుతుంది.. బీ అలర్ట్..

మొదటిపేజీ తరువాయి

మారడంతో ఎటూ పాలుపోని స్థితిలో పాక్ ఉంది. భారత్‌ను ఎదుర్కోలేమని తెలిసినా సరిహద్దులకు భారీగా సైన్యాన్ని తరలిస్తోంది. అటు చినాబ్ జల ప్రవాహాన్ని భారత్ ఆపేయడంతో పాక్‌లో జలాలు అడుగంటాయి. అక్కడ సాగు చేస్తున్న వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం సంభవిస్తోంది. అటు యుద్ధ సన్నద్ధతలో భాగంగా భారత్‌లో రేపు దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ నిర్వహించనున్నారు. యుద్ధ సన్నద్ధతను పరిశీలించేందుకు ఈ మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయి. 1971 తర్వాత ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించడం దేశంలో ఇదే మొదటిసారి. దేశవ్యాప్తంగా నిర్వహించే మాక్‌డ్రిల్స్‌లో ఆరు కీలక అంశాలు ఉంటాయి.

ఇందులో మొదటిది యుద్ధ సైరన్లు మోగించడం, కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సన్నద్ధతను పరిశీలిస్తారు.

రెండోది కంట్రోల్ రూమ్స్ సన్నద్ధత. మాక్‌డ్రిల్‌లో భాగంగా కంట్రోల్ రూమ్స్ ఎలా పనిచేస్తున్నాయి, వాటి సామర్థ్యాన్ని అంచనా వేస్తారు.

మూడోది పౌరులు, విద్యార్థులకు శిక్షణ. తమను తాము ఎలా రక్షించుకోవాలనే దానిపై శిక్షణ ఇస్తారు. సురక్షిత ప్రాంతాలకు ఎలా వెళ్లాలి, సైరన్లు మోగినప్పుడు ఎలా స్పందించాలి.

నాలుగోది వైమానిక దాడి లేదా సాధారణ దాడి జరిగినప్పుడు జనాలు ఎలా ఖాళీ చేయించాలనేది ఉంటుంది. దాడి సమయంలో శత్రు విమానాలు గుర్తించకుండా ఉండేందుకు బ్లాక్ ఔట్ చర్యలు ఉంటాయి.

ఐదో చర్యగా కీలక మౌలిక సదుపాయాలను కవర్ చేయడం ఉంటుంది. ముఖ్యంగా విద్యుత్ కేంద్రాలు, కమ్యూనికేషన్ టవర్లు, ఇంధన డిపోలు వంటి వాటిని కప్పేస్తారు. దీని కోసం నెట్స్, కవర్లు, ఆకుల వంటివి ఉపయోగిస్తారు.

ఆరో చర్యగా అధిక రిస్క్ ఉండే ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయించే ప్రక్రియ ఉంటుంది. దీనికనుగుణంగా బంకర్ల వంటివి శుభ్రం చేసి సిద్ధంగా ఉంచారు.

# ఏపీ నూతన ఎలక్ట్రానిక్ పాలసీ విడుదల

మొదటిపేజీ తరువాయి



వెల్లడించింది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నూతన విధానం కింద, ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లకు పెట్టుబడుల ఆధారంగా, కేటగిరీల వారీగా ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి యూనిట్లకు 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా, పరిశ్రమలో నియమితులయ్యే ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.4,000 నుంచి రూ.6,000 వరకు ఐదేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందించనున్నారు. పారిశ్రామిక ప్రగతికి అత్యంత కీలకమైన విద్యుత్‌ను కూడా రాయితీపై అందించాలని నిర్ణయించారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ఐదేళ్లపాటు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూపాయికే సరఫరా చేయాలని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వాతావరణం ఉందని ప్రభుత్వం వివరించింది. విశాఖపట్నం, తిరుపతి, శ్రీసిటీ, నెల్లూరు, కడప, అనంతపురం వంటి ప్రాంతాల్లో ఇప్పటికే ఎలక్ట్రానిక్ క్లస్టర్లు ఉన్నాయని గుర్తు చేసింది. నైపుణ్యం కలిగిన యువత, ప్రభుత్వ అనుకూల విధానాలు, మెరుగైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ వంటివి పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని ప్రభుత్వం తెలియజేసింది. ఈ సమగ్రమైన ప్రోత్సాహకాలతో కూడిన నూతన పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# నంద్యాల జిల్లలో పెద్దపులి కలకలం

మొదటిపేజీ తరువాయి

మంగళవారం తెల్లవారుజామున మరో దూడను చంపింది. వెలుగోడు పట్టణానికి చెందిన సేవానాయాక్ రైతు ఆవు మందపై వరుస దాడి చేసి దాడి చేసి దూడను చంపింది పెద్దపులి. వరుసగా రెండు రోజులు ఒకే రైతు ఆవుల మందపై పెద్ద పులి దాడి చేయడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసి ఆవును చంపడంతో ఆవుల రైతులు ఆవులను మరో ప్రాంతానికి మార్చి వేరే పొలంలో కట్టేయగా మళ్లీ ఆ ప్రాంతానికి వచ్చి ఆవుల మందపై దాడి చేసి దూడను చంపింది. రాత్రి ఆవులు మందపై దాడికి వచ్చిన పెద్దపులిని ఆవుల రైతులు తమ సెల్ ఫోన్లలో పెద్దపులిని చిత్రీకరించి కేకలు వేయడంతో పెద్దపులి పారిపోయింది.



# ప్రకాశం జిల్లాలో భూకంపం

తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 3.8 తీవ్రతతో భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. గంగాధర, చొప్పదండిలోని వాస గృహాలు, దుకాణ సముదాయాలు, సూపర్‌మార్కెట్లలో సామానులు కిందపడిపోగా, ఏం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు ఆందోళన చెందారు. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారం, లక్సెట్టిపేటలో భూమి కంపించింది.



# తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్



మన గళం, అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కంటిన్యూ అవుతున్నాయి. ఉదయం ఎండల తీవ్రత .. సాయంత్రానికి ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. ప్రధానంగా.. ఉత్తర తెలంగాణలో ఈదురుగాలతో కూడిన భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షం పడింది. దాంతో.. ఐకేపీ కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసిపోయింది. ఉదయం ఎండలు కాస్తుండగా.. సాయంత్రానికి ఈదురుగాలలతో భారీ వర్షం కురుస్తుండడంతో ధాన్యం తడిసిపోతోంది. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమైపోతున్నారు.

బుధవారం
07 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# బి.సి.మహిళలకు ఉపాధి...అంతా...బూటకమే

- రూ.150 కోట్ల మేర అవినీతికి కూటమి ప్రభుత్వం తెర తీసింది
- మా వద్ద అన్ని ఆధారాలున్నాయి
- ఈ విషయంలో సమగ్ర విచారణ జరగాలి
-పాత్రికేయుల సమావేశంలో వైకాపా రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం రామక్రిష్ణ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ సుభాష్ చంద్రబోస్



(మన గళం,కర్నూలు) : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలను మాయమాటలు చెబుతూ దగా చేస్తోందని వైకాపా రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం రామక్రిష్ణ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ సుభాష్ చంద్రబోస్ లు ఆరోపించారు. మంగళవారం నగరంలోని స్థానిక ఎస్వీ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను మోసం చేస్తోందని వారు విమర్శించారు. తాజాగా బి.సి.మహిళలకు ఉపాధి పేరిట రూ.150 కోట్ల మేర అవినీతికి తెర తీశారన్నారు. రాష్ట్రంలో లక్ష మంది మహిళలకు కుట్టు శిక్షణ, కుట్టు మిషన్లను అందజేస్తామంటూ లెస్ కు టెండర్ దాఖలు చేసిన వారికి కేవలం 5 వేల మంది మహిళలను కేటాయించి, అధికంగా వేసిన కంట్రాక్టర్లకు 95 వేల మంది మహిళలను కేటాయించారన్నారు. అంతే కాకుండా శిక్షణానంతరం అందజేసే కుట్టుమిషిన్లు సైతం మంచి కంపెనీలవి కాకుండా నాసిరకం కుట్టు మిషన్లను అందజేస్తున్నారన్నారు. ఈ విషయంలో తమ వద్ద అన్ని ఆధారాలున్నాయన్నారు. ఈ అవినీతి వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై తాము రాష్ట్ర గవర్నర్, చీఫ్ సెక్రెటరీలను సైతం కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు దేవపూజ ధనుంజయాచారి పాల్గొన్నారు.

# ఆశా లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

- ఈనెల 20వ తేదీ జరిగే సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొనాలి



మన గళం,కర్నూలు సిటి : ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఈనెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొంటున్నట్లు సిఐటియు నాయకులు తెలిపారు మేడే వారోత్సవాల్లో భాగంగా కల్లూరు, ముజఫర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు జెండాను సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సిఐటియు జిల్లా నాయకులు యం గోపాల్ ఆవిష్కరించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు యం గోపాల్ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప జి ఏసు మాట్లాడుతూ కార్మిక దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించడం శుభదాయకం అని ఎనిమిది గంటల పని దినం కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు వీరోచితం గా పోరాడి ఆ పోరాటంలో అశువులు బాసి వారి రక్తంతో తడిసిన జెండానే మనం మేడేగా జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని పనిభద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం తప్ప అమలు చేసే పరిస్థితి లేదని వారు తెలిపారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లు తీసుకుని రావడం వల్ల కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోయి కట్టు బానిసలుగా బ్రతికే పరిస్థితి వస్తుందని వారు తెలిపారు దీనికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన కార్మికులు కర్షకులు శ్రామికులు అంగన్వాడీ ఆశ మధ్యాహ్న భోజనం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు ఈరోజు నుంచి 20వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు అనంతరం శరీన్ నగర్, ముజఫర్ నగర్, కల్లూరు మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసును అందజేశారు ఈ కార్యక్రమంలో రాఘవేంద్రమ్మ ఆదిలక్ష్మి ప్రసన్న లక్ష్మి మద్దమ్మ సావిత్రి మహేశ్వరి శ్రీదేవి మహాలక్ష్మి సుజాత జ్యోతి నాగేశ్వరి సుంకులమ్మ పక్కిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విరామ బైబిల్ పాఠశాల తరగతులు



మన గళం,కర్నూలు సిటి : విరామ బైబిల్ పాఠశాల తరగతులు వేసవిలో చిన్నారులుకు ఎంతగానో ఉపయోగపడుతాయని కోల్స్ సెంటీనియల్ చర్చ్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని కోల్స్ సెంటీనియల్ చర్చ్ ఆధ్వర్యంలో చిన్నారులకు బైబిల్ విరామ తరగతులు నిర్వహించారు. వేసవి సెలవులను పురస్కరించుకుని పది రోజులుగా వివిధ విభాగాల్లో చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. నేడు ముగింపు సందర్భంగా కోల్స్ చర్చ్ నుంచి ఎస్బీఐ కూడలి, కొండారెడ్డి బురుజు వరకు చిన్నారులతో ర్యాలీ చేశారు. చిన్నారుల మంచి భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అబ్రహం లింకన్ తెలిపారు. చిన్నారులే భావిభారత పౌరులని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అబ్రహం లింకన్, దేవమనోహర్ రాజు,సుధీర్ జార్జ్, కిరణ్మాయి, రవికుమార్, అనిల్ కుమార్, సంజీవ రావు, మధుకర్, సంపత్, పాస్టర్లు, సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-శ్రమ్ కార్డులపై అవగాహనా సదస్సు





మన గళం,కర్నూలు లీగల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు జి. కబర్ధి వారి సూచనల మేరకు, బి. లీలా వెంకట శేషాద్రి,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు మంగళవారం స్థానిక ఎంపీడీఓ మీటింగ్ హాల్, కర్నూలు లో ఉన్న గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకానికి వంట చేసే వారు ,వారి సహాయకులకు ఈ శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమాద్రి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వీరికి ఈ శ్రామ్ కార్డులు ఈ శ్రామ్ పోర్టర్ లో ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. ఈ కార్డులు పొందిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 74 మంది కి ఈ సదస్సు లో ఈ శ్రమ్ కార్డ్స్ అందించా మని తెలిపారు.ఈ కార్యక్రమం మండల్ ప్రజా పరిషత్ ఆఫీసర్ రఘునాథ్, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు వసంత లక్ష్మి, విజయకుమారి ల ఆధ్వర్యంలో విజయవంతమైనదని జడ్జి తెలిపారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి, పర్మినెంట్ చేయాలి

- సిఐటియు నేతల డిమాండ్




మన గళం,కర్నూలు సిటి : కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర మేడే వారోత్సవాలను పురస్కరించుకొని ఆశా వర్కర్లు మేడే కార్మిక సిఐటియు జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎం. పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనసిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు పతాక ఆవిష్కరణ చేసి ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలునిర్లక్ష్యంభావిస్తున్నాయి. దశలవారీగా సిఐటియు అనేక పోరాటాలు చేసిన సందర్భంగా కొన్నిడిమాండులనుపరిష్కరిస్తామని గతంలో వైయస్సార్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. తర్వాత వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి మాట తప్పింది. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి దానిని అమలు చేయడం లేదు. పని భద్రత కల్పించి ఆశా వర్కర్లను పర్మనెంట్ ఉద్యోగులుగా చేయాలి ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించడం నిర్లక్ష్యం వహిస్తున్నారు కనీసం 6% అయినా నిధులు కేటాయించాలి ప్రభుత్వ రంగాలను ప్రైవేటు ధర్నా చేయకుండా ఆపాలి ప్రభుత్వమే వైద్య రంగాన్ని నడపాలి ఆశా వర్కర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారికి భద్రత కల్పించాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తించే విధంగా చేయాలి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశలుగా మార్పు చేయాలి ఈ డిమాండ్ల సాధన కోసం మే నెల 20వ తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునివ్వడం జరిగింది. సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఆశా వర్కర్లు పద్మావతి నాగమణి బి నాగమ్మ ఏ వెంకటరమణమ్మ ఆశా బి శాంత కుమారి ,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ,మంగళవారం కర్నూలు బుధవారపేటలోని సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవని, అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని ,మెనూ ప్రకారం ఆహారం అందించ డం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు, ఇక నుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# కీర్తన అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిబి. లీలా వెంకట శేషాద్రి , మంగళవారం కర్నూలు వెంకటరమణ కాలనీలోని కీర్తన అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. అనంతరం అనాధ ఆశ్రమంలో రికార్డులు సరైన రీతిలో నిర్వహించాలని అలాగే పరిశుభ్రతను పాటించాలని అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.

# షర్మిలమ్మ కర్నూలు పర్యటన వాయిదా

మన గళం,కర్నూలు పాతబస్తీ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన ఈనెల 11వ తేదీన ప్రకటించబడినదని కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయబడినదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ప్రకటించి నందున తదుపరి కర్నూలు పర్యటన షెడ్యూలు ఎప్పుడు ఉన్నది తెలియజేస్తామనీ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# క్షతగాత్రులకు..పరామర్శ



మన గళం,కర్నూలు వైద్యం : శ్రీశైలం దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న ప్రయాణంలో ప్రమాద కారణంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, ,ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిలు పరామర్శించారు. కార్యక్రమంలో టీటీడీ మాజీ బోర్డు మెంబర్ సీతారామ రెడ్డి ,, వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.05,2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ



పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తా

– రాష్ట్ర మంత్రి టి.జి భరత్




మన గళం,ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు గుర్తింపు తెచ్చేందుకు తాను కృషి చేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసిలో ఎంఎస్ఎంఈ మెగా టెక్స్ టైల్స్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, సవితమ్మలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో టెక్స్ టైల్స్ పార్క్ తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటుచేసే దిశలో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఎమ్మిగనూరు ఎంఎస్ఎంఈ పార్కులో పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను పూర్తిగా సహకరిస్తానన్నారు. ముందుగా ఎకో సిస్టం తయారుచేస్తే తర్వాత పరిశ్రమలు తరలివస్తాయన్నారు. ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలతో తయారుచేసే శాలువాలను టిటిడిలో ఉపయోగించుకునేలా మాట్లాడతానని చెప్పారు. తన శాఖలో సైతం వీటిని ఉపయోగిస్తానని చెప్పారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు మా ప్రభుత్వం కొనసాగితే రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ముందు వరుసలో ఉంటుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం: లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.05,2025) ఆలయ ప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వర స్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ఈనెల 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...సీఐటీయూ

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని గూడూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఆశ వర్కర్ల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ అన్నారు,

ఆషాడే సందర్భంగా బెలగల్ మండలం బెలగల్, పోలకల్ పిహెచ్సి లలో సిఐటియు ఆధ్వర్యంలో బెలగల్ పిహెచ్సిలో %జనూ% ఉమామహేశ్వరి గారికి, పోలకల్ పిహెచ్సిలో సూపర్వైజర్ రాజా మియా,లకు ఆశ వర్కర్లు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది,, ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఉష, మంగమ్మ, శైలజ, లక్ష్మీకాంతమ్మ లు మాట్లాడుతూ......

, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి కార్మికులకున్న సమ్మె హక్కును , ట్రేడ్ యూనియన్ హక్కులను. సమూలంగా మార్చివేసి,, బానిసలుగా మార్చి వేయాలని చూస్తున్నదని, కార్మికులు తమ ప్రాణ త్యాగాలతో సాధించుకున్నటువంటి. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా మార్చడం కార్మిక వ్యతిరేక చర్య అని. అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తున్న, నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేవలం అంబానీ






అదాని లాంటి బడా పెట్టుబడుదారుల వారిలాభాల కోసమే కార్మికులను బలి పశు వులు,గా మారుస్తున్నదని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకుండా 10,000 ఇచ్చి వ్యక్తి చాకిరి చేయించుకుంటున్నదని, గత ప్రభుత్వ కాలంలో ఆశా వర్కర్లతో అధికారులు చేసుకున్న ఒప్పంద హామీల జీవులను వెంటనే విడుదల చేయాలని,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం లేబర్ కోడ్ ల రద్దు కోసం మే 20వ తేదీన జరుగుతున్న. దేశవ్యాప్త, సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు స%శీ%పూర్ణంగా పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల,కి బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు,. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకురాలు హుస్సేన్ బి, దేవమ్మ, శాంతమ్మ, జమాల్ బి, జయలలిత, సుంకులమ్మ, నూర్జహాన్, లక్ష్మీదేవి, పుణ్యవతి, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో పాల్గొన్న నేత ఎస్.వి.మోహన్ రెడ్డి



మన గళం,పాతబస్తీ : మంగళవారం కర్నూలు నగరంలోని బుధవారపేట లో వార్డు నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ మాతా మారెమ్మ జాతర మహొూత్సవ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై , పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు,పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కళారాధన రజతోత్సవ లోగో ఆవిష్కరించిన మంత్రి ఫరూక్

**- 25 సంవత్సరాలుగా కళారాధన కళా సేవలు ప్రశంసనీయం**
**- మంత్రి ఫరూక్**

మనగళం, నంద్యాల :కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాలలో 2000 సంవత్సరంలో ప్రారంభించబడి గత 25 సంవత్సరాలుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా కళారాధన రజతోత్సవ వేడుకలలో భాగంగా సంవత్సరం పొడవునా భారీ రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ రజతోత్సవ కార్యక్రమాల లోగోను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్విరామంగా గత 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఇంత సుదీర్ఘకాలం ఇన్ని కార్యక్రమాలను నిర్వహించడం చిన్న విషయం కాదని, ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి, అంకితభావంతో కళాయజ్ఞం కొనసాగించి నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర నలుమూలల, దేశంలో వివిధ ప్రాంతాలలో తీసుకువెళ్లారని అభినందించారు. కళలు,సాంస్కృతిక వారసత్వ సంపదగా భావించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళారంగం నుంచి ఉన్నత స్థాయికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో కళలకు తిరిగి పునర్వైభవం మొదలైందని అన్నారు. మే నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ దాకా కళారాధన నిర్వహించనున్న వివిధ కళా, సాహితీ, నాటక, నృత్య, సంగీత ఉత్సవాలు విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. కళారాధనకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కళారాధన ప్రతిఏటా మే నెలలో "కళాసాధన"పేరిట 20 అంశాలలో, 25 మంది శిక్షకులతో, 400 మంది బాలబాలికలకు ఉచిత శిక్షణ శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ శిక్షణ పొందిన వారితో ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఏర్పాటు చేసి బాలలలో సాంస్కృతిక కళల పట్ల అభిరుచిని పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఆగస్టులో "మాతృభూమికి కళార్చన" పేరిట దాదాపు 75 అంశాలలో 5000 మంది విద్యార్థులు పాల్గొనే లాగా చేసి వారిలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. నాటక విభాగం ఆధ్వర్యంలో అనేక పద్య నాటకాలు, సామాజిక స్పృహ పెంచడానికి సాంఘిక నాటకాలు, బాలల నాటకాలు రూపొందించి నంది నాటక ఉత్సవాలలో, రాష్ట్రంలోని వివిధ పరిషత్ నాటక పోటీలలో పాల్గొని అనేక నంది బహుమతులు , రాష్ట్రవ్యాప్తంగా వందలాది బహుమతులు నంద్యాలకు తీసుకు వచ్చామని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఖరగ్ పూర్ ,ఢిల్లీ, బెంగళూరు వంటి పలు నగరాలలో కళారాధన ప్రదర్శనలు నిర్వహించామని,కువైట్ నగరంలో కువైట్ తెలుగు కళా సమితి ఆహ్వానం మేరకు ఒకరోజు మొత్తం కళారాధన నంద్యాల నాటకోత్సవాలు నిర్వహించామని అన్నారు. యువతలో సృజనాత్మక కళలను ప్రోత్సహించడానికి "కళా సృజన" పేరిట ప్రతిఏటా యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, "కళావైభవం" పేరిట రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు, భారతీయం, మినీ నంది నాటకోత్సవాలు, నంద్యాల ఉత్సవాలు నిర్వహించామన్నారు. నంద్యాలలో రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాల నిర్వహణలో,నంద్యాల పురపాలక టౌన్ హాల్ పునర్నిర్మాణంలో క్రియాశీలక పాత్ర వహించామన్నారు.



- కళారాధన రజతోత్సవ లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫయాజ్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కళా రత్న, కందుకూరి పురస్కార గ్రహీతలు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, సుంకర రాజశేఖర్ ప్రసాద్, కళారాధన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్, యువజన విభాగం కార్యదర్శి నాగేంద్ర, రాజా తదితరులు పాల్గొన్నారు.

# దౌలత్ ఖాన్ కుటుంబానికి ఇచ్చిన హామీ నెరవేర్చాలి



మనగళం, నంద్యాల :స్థానిక జమాత్ ఏ ఇస్లామి హింద్ కార్యాలయంలో దౌలత్ ఖాన్ న్యాయ పోరాట కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కన్వీనర్ ఎజాజ్ హుసేన్ మాట్లాడుతూ మాజీ సైనికులు కార్గిల్ వీరుడు దౌలత్ ఖాన్ మరణించి 3 నెలలు గడుస్తున్నా ఇప్పటికి న్యాయం జరగలేదని అదేవిధంగా దౌలత్ ఖాన్ మరణానికి కారణమైన నంద్యాల మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ సిబ్బంది పై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. న్యాయపరంగా మునిసిపల్ కమీషనర్ పై మునిసిపల్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు కంప్లయింట్ చేయడం జరిగిందని తెలిపారు. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ఈ నెల ఆఖరులోగా దౌలత్ ఖాన్ కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు ఆ కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మంగళగిరి లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా ఫక్రుద్దీన్ పార్టీ, సుహెల్ రాన , నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.05.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటిగ్రేటెడ్ రూరల్ ఎనర్జీ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ భూముల స్థలసేకరణపై ఆర్డీఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, ఆత్మకూర్, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూముల స్థల సేకరణ చేపట్టాలని ఆర్డీఓలను, తహశీల్దార్లను ఆదేశించారు. పాణ్యం, సుగాలిమెట్ట ప్రాంతాలలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, డోన్ మండలం ఉంగరాలగుట్ట ప్రాంతంలో కూడా 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని సంబంధిత ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాల పై ఎపిఐఐసి జోనల్ మేనేజర్ తో కలిసి పరిశీలించాలని నంద్యాల, డోన్ ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఆత్మకూరు మండలంలో కూడా ప్రభుత్వ భూములు 2.5 ఎకరాల మేర ఉంటే పరిశీలించాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు. రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలో 5 వేల ఎకరాలను గుర్తించి




నివేదికలు ఇవ్వగా అందులో 765 ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి రిలయన్స్ సంస్థ నుండి అంగీకారం రావడం జరిగిందన్నారు. అందులో గడివేములలో 300 ఎకరాలు, చాగలమర్రిలో 105 ఎకరాలు, రుద్రవరంలో 190 ఎకరాలు, ఆళ్లగడ్డలో 170 ఎకరాలు ఉన్నాయని, సదరు భూముల్లో ఎలాంటి ఆక్రమణలు వున్నా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. పిఎం కుసుమ్ సంబంధించి పాణ్యం, నంద్యాల, గోస్పాడు, జూపాడుబంగ్లా, భానుముక్కల, ప్యాపిలి మండలాల్లో 10 ఎకరాల మేరకు ప్రభుత్వ భూములు పరిశీలించి సబ్ స్టేషన్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లా,మహిళా జైళ్ల తనిఖీ

మన గళం,కర్నూలు లీగల్ : మంగళవారం జిల్లా న్యాయ సేవాది కార సంస్థ ,కార్యదర్శి, బి. లీలా వెంకట శేషాద్రి కర్నూలు పురుషుల కేంద్ర కారాగారం,మహిళ కారాగారాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా

జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ



సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం, ఖైదీలు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ భవనాన్ని ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఉంచాలి

**– శివారు ప్రాంతానికి తరలించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**





మన గళం డోన్ నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటూ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పట్టణ మండల ప్రజలకు రైతాంగానికి సౌకర్యంగా ఉండే విధంగా పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు నిర్వహించాలని రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మన సొంత ప్రయోజనాల కోసం శివారు ప్రాంతాలకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్ కోయిలకొండ నాగరాజు పట్టణ మండల కమిటీ సభ్యులు చిన్న రహమాన్ భాస్కర్ రెడ్డి శివరాం అక్బర్ బాషా డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్నిదేశించి పట్టణ,మండల కార్యదర్సులునక్కి శ్రీకాంత్,కోయలకొండ నాగరాజు,పట్టణ మండల కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, %బూఎ% బాస్కర్ రెడ్డి, టీ శివరాం,అక్బర్ బాషా లు మాట్లాడుతు ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ భవనం పురాతణమైనదని, అక్కడ నుండి నూతనంగా నిర్మించిన కొత్త భవనంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయంకు మార్చాలని వారు డిమాండ్ చేశారు,

గత వారం క్రితం రిజిస్ట్రేషన్ కార్యాలయంను ప్రభుత్వ %×ు×% దగ్గర ఉన్న (స్కిల్ డవలప్ మెంట్ ) భవనంలోనికి మార్చండి అని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అయితే అక్కడ ఆ భవనంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం పెడితే రైతులకు, వ్యాపారస్థులకు రిజిస్ట్రేషన్ కార్యాలయంకు పోవడానికి, తిరిగి రావడానికి రవాణా ఖర్చులతో పాటు భద్రత కూడా ఉండదని వారు ఆవేదన వ్యక్తం,చేశారు.

ప్రభుత్వ భవనం, మరియు డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ పీజులు చెల్లించడానికి, మరియు అమ్మిన వారికి ఇచ్చే డబ్బులు తీసుకొని తిరిగే ప్రాంతం చాలా భద్రత గల ప్రాంతంగా ఉండాలని, అందుకు అనువైన ప్రాంతం (షాదిఖానా) పక్కన ఉన్న కార్యాలయం అని, రిజిస్ట్రేషన్ కోసం వచ్చి పోయే వారికి కూడా పాత బస్టాండ్ కి రైల్వే స్టేషన్ కి పర్లంగా దూరలో ఉందని, బస్సు దిగిన, ట్రైన్ లో వచ్చి దిగిన నడిచి పోడానికి దగ్గరగా ఉందని, అలాంటి కార్యాలయం కాదని దూరం మార్చడం కరెక్ట్ కాదని వారు అధికారులను కోరారు,

కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన కార్యాలయం రైల్వే స్టేషన్ కిగాని, పాత బస్టాండ్, మరియు బేతంచెర్ల బస్సులు ఆగే బస్టాండ్ లకు 2కిలోమీటర్లు దూరంగా ఉంటాదని, కొత్త బస్టాండ్ కి ఒక కిలోమీటర్ దూరంగానే ఉందని, మరియు పట్టణంలోని ఛిగరమాన్ పేట, కొండ పేట, చాకిరేవ్ మిట్ట, %బూ% నగర్, శ్రీరామ్ నగర్, పాత పేట తదితర కాలనీ వాసులకు కూడా అనుకూలంగా లేదని, దూరంతో పాటు రైతులకు, వ్యాపారస్థులకు ప్రజలకు సౌకర్యం లేని ప్రాంతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం పెట్టడం సబబు కాదని వారు అధికారులను హెచ్చరించారు,

రైతులు, వ్యాపారస్తులు పట్టణ ప్రాంత ప్రజలు పోవడానికి చాలా దూరంగా ఉందని, ముఖ్యంగా డబ్బులు పెట్టుకొని తిరిగే కార్యాలయం కనుక అందరికి అనుకూలమైనది నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయంఅని, అది (షాదిఖాన) పక్కన కొత్తగా నిర్మించిన భవనంలోనే పెడితే అందరికి అనుకూలంగా బాగుంటాదని, అందరు ఆ ప్రాంతం అందరికి అనుకూలమైన ప్రాంతం అని, వారు తెలిపారు, రైతులకు, వ్యాపారస్థులకు, ప్రజలకు, అందరికి అనుకూలమైన ప్రాంతంలోనే ఉంచే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

లేని పక్షములో సంబంధిత అధికారులు %×ు×% దగ్గర ఉన్న కార్యాలయంలోనికి మార్చాలని చూస్తే రైతులు, వ్యాపారస్థులు, రైటర్లతో కలసి సీపీఎం పార్టీ ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

# దామోదరం సంజీయయ్య బాల సదన్ ను తనిఖీ చేసిన న్యాయమూర్తి



మన గళం,కల్లూరు : జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మంగళవారం పెద్దపాడులోని దామోదరం సంజీయయ్య బాల సదన్ ను తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో బాలల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం ఎల్ ఎస్ యు యం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. బాల సదన్ నందు పిల్లలకు అందిస్తున్న ఆహారం, ఆరోగ్య మరియు సంరక్షణ గురించి తనిఖీ చేసారు. అనంతరం బాల సదన్ నందు భోజన శాల .మరియు పిల్లల రూమ్ నందు పై కప్పు పేచ్చులు ఉడుతుండడాన్ని గమనించి అక్కడి అధికారిని విచారించాగా స్లాబుల రిపేర్ కోసం పంచాయతీరాజ్ శాఖ నుండి టెండర్లు పిలవడం జరిగిందని అమౌంట్ శాంక్షన్ అయిందని వారు జడ్జికి తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ సుంకులా పరమేశ్వరి జాతర" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాటసాని దంపతులు

మన గళం,గడివేముల : మంగళవారం పాణ్యం నియోజకవర్గం పరిధిలోని గడివేముల మండలం : బూజునూరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న "శ్రీశ్రీశ్రీ సుంకూలపరమేశ్వరి జాతర మహొత్సవ" కార్యక్రమానికి వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా హాజరై, పూజలు నిర్వహించిన అనంతరం వారి ఆతిథ్యం స్వీకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జిలు,కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల, మండల నాయకులు,గ్రామ వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు.




మన గళం డోన్ మండలం వెంకటాపురం గ్రామంలో పకృతి వ్యవసాయం పై రైతులకు %ూౖా ూ%1 అశోక్, గ్రామ ఉద్యానవన అధికారి వెంకట రాముడు,%×జౖా% లు మరియు టీడీపీ నాయకుడు పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించి అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు క్రిమిసంహారక మందులు వాడటం వలన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రుల పాలు కాకుండా ఉండాలంటే పకృతి వ్యవసాయం చేయాలనీ రైతులు స్వతహాగా జీవంమృతం, వేపనూనె కాషాయం, భ్రమ్మాస్రం, ఆవుపేడ, ఆవు మూత్రం వంటి వాటితో తయారు చేసుకొని పిచికారీ చేయడం వల్ల పంట దిగుబడి పెరిగి, ప్రజలు ఆరోగ్యం గా ఉంటారని సూచించారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# పరమ పవిత్ర పతివ్రతా మూర్తి సీతామాత

**– మాళిగి పావని విశ్వ హిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి కో-కన్వీనర్**



మన గళం,కల్లూరు : విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో మంగళవారం ఉల్చాల వై రోడ్డు జంక్షన్ వద్ద గల వాసవి నగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో "సీతానవమి" సందర్భంగా సీతారాముల పూజ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా సత్సంగ కన్వీనర్ కృష్ణ పరమాత్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ముఖ్య వక్తగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి జిల్లా కో కన్వీనర్ పావని మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించి నభారతీయ జీవన గ్రంథం శ్రీమద్రామాయణం ఆ రామాయణంలో సామాన్య మానవ జీవనం ఆదర్శవంతంగా ఎలా ఉండాలో నేర్పించినదనీ, భార్యాభర్తల అనుబంధం ఎలా ఉండాలో సుస్పష్టంగా రామాయణ మహాగ్రంథం తెలియజేసిందని అన్నారు. మహా పతివ్రత అయిన సీత తన జీవితాన్ని మొత్తం శ్రీరామునికే అంకితం చేసిందని చిన్నప్పుడే అప్రతిహత శక్తిమంతురాలై శివధనస్సును వంటి చేత్తో కదిలించిన ఆమె అంతే అణుకువతో శ్రీరాముని భార్యగా జీవనాన్ని కొనసాగించిందన్నారు. 14 సంవత్సరాలు వనవాసం అనుభవించడానికి సిద్ధపడిన రాముని తో పాటు వనవాసానికి తానూ వస్తానని అనగా సీత నువ్వు రాజపుత్రికవు,సుకుమారి వి నారచీరలు ధరించి,అడవిలో కందమూలాలు తింటూ కాలినడకన ప్రయాణిస్తూ జీవించాలని అందువల్ల నీవు అయోధ్యలోనే నివశించమన్న శ్రీరాముని మాటకు సీతాదేవి ప్రభూ భర్త ఎక్కడో భార్య కు అక్కడే స్వర్గం,రాజప్రాసాదం, అన్న మాటతో తన పాతివ్రత్యాన్ని ప్రదర్శించిందని,నేటి హిందూ మహిళలు కూడా భర్త కష్టసుఖాల్లో పాలుచుకుంటూ సంసారాన్ని ,పిల్లలను వృద్ధిలోకి తేవాలన్న సందేశం రామాయణంలోని సీతామాత ద్వారా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో శారద,హేమలత,ఇతర మాతృమూర్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ఆశీర్వాద బలమే...ఇది

**– ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి**



మన గళం,ఎమ్మిగనూరు : సంవత్సరం గడవ క ముందే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీర్వాదంతో ఎం ఎస్ ఎం ఇ టెక్స్టైల్ పార్కును ప్రారంభించుకుంటున్నామని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. ఎం.ఎస్.ఎం.ఇ. టెక్స్ టైల్ పార్కు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిస్తున్న చేనేతకు జీవం పోసి చేనేత కళాకారుల కు జీవనోపాధి కల్పించడమే ఈ కూటమి ప్రభుత్వం ఉద్దేశమని , కూటమి ప్రభుత్వం చేనేతను బ్రతికిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసుకుంటున్నట్లు తెలిపారు.

# చేనేతలకు స్వర్ణయుగం

- నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం
- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



మన గళం,ఎమ్మిగనూరు : మన ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత % db% జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఇ పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత %db% జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత %db% జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేనేతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు... మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని చెప్పారన్నారు..మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు పరుస్తున్నామన్నారు... అంతే కాకుండా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నెల ఒక్కొక్క చోట ఎగ్జిబిషన్ లను ఏర్పాటు చేసి వారికి సౌకర్యంగా అన్ని సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు....ముఖ్యమంత్రి చేసిన కృషి వల్ల రాష్ట్రానికి చాలా క్లస్టర్లు మంజూరు చేసి రూ.348 కోట్లు కేటాయించారన్నారు..చేనేతలకు లేటెస్ట్ డిజైన్ల శిక్షణ ఇచ్చేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేయబోతున్నామని, ఎమ్మిగనూరు లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్రేమ్ లూమ్స్ కావాలనుకునే వారందరికీ వారికి అర్హత ప్రకారం 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్ లూమ్స్ కూడా చేనేతలకు ఇస్తామన్నారు... ఇచ్చిన హామీ మేరకు త్రిఫ్ట్ ఫండ్ కూడా 5 కోట్ల రూపాయలు అందచేస్తామన్నారు..అంతేకాకుండా విశాఖలో 172 కోట్ల రూపాయలతో నిర్మించిన యూనిటీ మాల్ ను కూడా ప్రధానమంత్రి గారు ప్రారంభించారన్నారు.. అందులో మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు ఎగ్జిబిషన్స్ లో నిరంతర%శీ%గా పెట్టుకోవచ్చునన్నారు.. ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో చేనేతలకు హెల్త్ పాలసీ కూడా ఇవ్వబోతున్నామన్నారు... అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు పెన్షన్ కూడా పెంచామన్నారు... మెగా టెక్స్టైల్ పార్క్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు... 25 ఎకరాల్లో హ్యాండ్లూమ్ పార్క్, మిగతా భూమిలో ఇండస్ట్రియల్ టెక్స్టైల్ పార్క్ తీసుకొని వచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.... ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచామని, న్నా క్యాంటీన్ లు ప్రారంభించామని, దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని, ఉచిత ఇసుక అందించామని మంత్రి తెలిపారు. పల్లె పండుగ ద్వారా రోడ్ల మీద గుంతలను పూడ్చామన్నారు.. ఇచ్చిన మాట ప్రకారం కర్నూలు కు హై కోర్టు బెంచ్ తీసుకొని వస్తున్నామని, అదే విధంగా డ్రోన్ హబ్ ను కూడా తీసుకొని వస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల టెక్స్టైల్ పార్కు సాధ్యమయిందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కు లో మొదటి దశలో 22 ఎకరాల్లో మూడు నెలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామన్నారు.. మిగిలిన 50 ఎకరాలలో టెక్స్టైల్ రిలేటెడ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు...పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. రిలయన్స్ కంపెనీ వారు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత లను ఆర్థికంగా బలపరచాలనే ఉద్దేశంతో ఇలాంటి పార్కు లను ఏర్పాటు చేశారన్నారు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. చేనేత %db% జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ ను మొదటి ఫేస్ లో అభివృద్ధి చేయడానికి ఏపీఐఐసీ నుంచి రోడ్లు, నీటి సదుపాయాలు కల్పించేందుకు 6.9 కోట్లు నిధులు కేటాయింపు చేశారన్నారు.. ఈ 77 ఎకరాలు పార్కులో 22 ఎకరాలు చిన్న చిన్న ప్లాట్లుగా మగ్గాలు పెట్టుకోవడానికి, మిగిలిన భూమి వస్త్ర పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి కేటాయించుకోవడం జరిగిందని కమిషనర్ తెలిపారు.వీవర్స్ కి ఐడెంటిటీ కార్డు ఇప్పించడం జరుగుతుందని, దీని వలన ముద్ర లోన్ వస్తుందని , కరెంటు ఫ్రీగా లభిస్తుందని తెలిపారు. ఇక్కడ కేటాయించిన ప్రదేశంలో షెడ్ లాగా కట్టుకొని, క్యాంటీన్ పెట్టుకొని, డిజైన్స్ స్టూడియో పెట్టుకన్నట్లైతే 365 రోజులు పని ఉంటుందని తెలిపారు. మన మార్కెటింగ్ మనమే చేసుకుని లాభపడవచ్చునని తెలిపారు...

## సిఐటియు మరియు ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలపై ఈనెల 20న సమ్మె





మన గలం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని లద్దగిరి గ్రామంలో పిహెచ్ సి లో ఆశ వర్కర్లకు సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుబేదా ఈనెల 20 తారీకున జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆశ వర్కర్లకు పిలుపు ఇవ్వడమైనది. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు.లేబర్ కోడ్ ని రద్దు చేయాలి కార్మిక చట్టాలు పటిష్ట పరచాలి కనీస వేతనం ఇవ్వాలి కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్చాలి ఒప్పంద జీవోలు ఇవ్వాలి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి నియమాకాలు ప్రభుత్వమే చేపట్టాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఆరోగ్య రంగానికి నిధులు కేటాయించాలి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ అమ్మకాని ఆపాలి ప్రజా సంపదను కాపాడాలి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని. మెడికల్ ఆఫీసర్ భాస్కర్ గారికి. శారద ఆశ నోడల్ ఆఫీసర్ గారికి శాంత సి హెచ్ ఓ గారికి ఆశ వర్కర్లు అందరు కలిసి ఈ నెల 20 తారీకున సమ్మెలకు వెళ్తున్నామని తెలియజేస్తూ సమ్మె నోటీస్ వారికి ఇవ్వడమైనది. ఆశ. సరోజ. సువర్చల. సరస్వతి. రేణుక. లక్ష్మి.సుజాత. కృప. గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు

# దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, 3 ఈవో పోస్టుల ఖాళీలు

- మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు అంగీకారం
- కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు
- 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు
- భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కార్యక్రమాలు చేపట్టాలి
- దేవాలయ భూముల్లో శాఖాహార హెూటళ్లకు మాత్రమే అనుమతి
- దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మన గళం అమరావతి, : దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవోతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్-1 ఈవో 6, గ్రేడ్-3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

ప్రతి భక్తుడికు అన్నప్రసాదం : రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'అన్నప్రసాదం' రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలి.' అని సీఎం అన్నారు.

దశలవారీగా ప్రముఖ ఆలయాల అభివృద్ధి: రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి, మొదటి దశలో 23 ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి ఇవి గ్రోత్ ఇంజిన్లు అయ్యేలా చూడాలని చెప్పారు. 'దేవాలయ భూములు ఆక్రమణకు గురవ్వకుండా, ఆస్తులను పరిరక్షించేలా.. వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలి. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి. ఈ క్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి. దేవాదాయ భూములు హెూటళ్లకు లీజుకు ఇచ్చినప్పుడు అక్కడ శాఖాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

అన్ని నోటిఫైడ్ ఆలయాల్లో సీసీ కెమెరాలు : 'బాలాజీ ఆలయ నిర్మాణ నిధి' ఏర్పాటు చేసి... రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు... ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని... తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యత : అన్ని ఆలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 6 ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటాము. అటవీ శాఖతో సమన్వయం చేసుకుని మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపడతాం. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచాం. 175 ఆలయాల్లో ఆన్లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ హుండీ వంటివి తీసుకువచ్చాం. రూ.7 కోట్ల ఆదాయం



కన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టాం. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగిస్తాం.' అని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం : రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు-321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయి.

## శ్రీశైలం అన్న ప్రసాదానికి భారీ విరాళం



మనగళం శ్రీశైలం 05.05.2025 శాశ్విత అన్నదాన ప్రసాదా పథకానికి విరాళం రూ.1,00,116 /–లను శ్రీ ఎన్. రామాంజనేయులు, నెల్లూరు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## పతనావస్థలో డాలర్ వారెన్ బఫెట్ వెల్లడి

మనగళం అమెరికా డాలర్ పతనావస్థలో ఉందని ప్రముఖ బిలియనీర్, బెర్క్‌షైర్ హాత్వే సిఇఒ వారెన్ బఫెట్ అన్నారు. శనివారం జరిగిన బెర్క్‌షైర్ హాత్వే 60 వార్షిక వాటాదారుల సమావేశంలో బఫెట్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డాలర్ డీలా పడుతోందన్నారు. ”ఒక దేశంగా మనకు ఎప్పుడూ చాలా సమస్యలు ఉంటాయి. కానీ ఇది మాత్రం మనమే తెచ్చుకున్న సమస్య. అమెరికా ఆర్థిక విధానాలు, వాణిజ్య విధానం వంటివన్నీ డాలర్ మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి.” అని బఫెట్ పేర్కొన్నారు. పెట్టుబడిదారులు కేవలం యుఎస్ డాలర్ మీద మాత్రమే కాకుండా, ఇతర కరెన్సీలలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. అమెరికాలో ఆర్థిక లోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఉందన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (05.05.2025) శ్రీ మారుతి భజన మండలి, గుత్తి, అనంతపురం జిల్లా వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, లింగాష్టకం, శ్రీశైల శివమయం, శివశివ శంకరా, అమ్మా భ్రమరాంబాదేవి, కనరండి కనరండి శ్రీశైలం, పాతాళగంగమ్మ పాదాలు కడుగగా మొదలైన పలు భక్తిగీతాలను, భజనకీర్తనలను సంజీవ, ఆదినారాయణ, మల్లికార్జున, బీరప్ప, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, సుధాకర్, రామాంజనేయులు తదితరులు ఆలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## 150 మంది వికలాంగులు తమ సమస్యలను తీర్చమంటూ కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ కలిశారు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి దాదాపు 150 మంది వికలాంగులు కర్నూలు కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గారిని కలిసి తమకు ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టించాలని మరియు పెన్షన్ లేనివారికి పెన్షన్ ఇప్పించవలసిందిగా వారు కోరగా డి విష్ణువర్ధన్ రెడ్డి గారు మరియు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి గారు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు



## నాలుగో స్థానానికి తగ్గిన హ్యుండాయ్

మన గళం : భారత ఆటోమొబైల్ రంగంలో చాలా కాలం రెండో అతిపెద్ద సంస్థగా కొనసాగిన హ్యుందారు మోటార్ ఇండియా అనుహ్యంగా తన మార్కెట్ వాటాను కోల్పోయింది. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమోటివ్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) గణంకాల ప్రకారం.. హ్యుందారు మోటార్స్‌ను అధిగమించి మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలోకి వచ్చింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ మార్కెట్ వాటా 40 శాతం దిగువకు పడిపోయింది. టాటా మోటార్స్ మాత్రం యథాతథంగా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దేశీయంగా 3.49 లక్షల పాసింజర్ వాహనాలు విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 3.44 లక్షల వాహన విక్రయాలతో పోలిస్తే 1.55 శాతం పెరుగుదల ఉంది. కాగా.. మారుతీ సుజుకీ గడిచిన ఏప్రిల్‌లో 1,38,021 యూనిట్లను విక్రయించి 39.44 శాతం మార్కెట్ వాటాకు పరిమితమయ్యింది. గతేడాది ఇదే నెలలో 40.39 మార్కెట్ వాటాను కలిగి ఉంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) వేగంగా రెండో స్థానంలోకి వచ్చింది. ఈ సంస్థ ఏప్రిల్‌లో 48,405 వాహనాలు విక్రయించి 13.83 శాతం మార్కెట్ వాటాను సాధించి.. రెండో స్థానంలో నిలిచింది. ఇంతకాలం రెండో స్థానంలో ఉన్న హ్యుందారు ఏప్రిల్‌లో 43,642 యూనిట్ల అమ్మకాలతో 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానానికి పరిమి తమైంది.

విలేకరులు..కావలెను

కర్నూలు ఉమ్మడి జిల్లాలు కేంద్రంగా ప్రచురితమవుతోన్న
మా కలం...మీ గళం.. 'మనగళం'.. తెలుగు దినపత్రికలో
స్వచ్ఛందంగా పని చేయుటకు జిల్లా కేంద్రాలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

అర్హతలు :
- కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి,
- తెలుగు స్పష్టంగా చదవగలిగి, రాయగలిగి ఉండాలి,
- సామాజిక అంశాల పట్ల కనీస అవగాహన, సమాజ సేవలో భాగస్వాములవ్వాలనే తపన...ఉంటే చాలు
- నైతిక విలువలు...తప్పనిసరి

సంప్రదించవలసిన..చిరునామా :
-45-119-ఎ, రైల్వే స్టేషన్ వద్ద,
నరసింహారెడ్డి నగర్, కర్నూలు-518 002.
మొబైల్ నెంబర్స్ : 94413 36772, 80087 88416.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310